డిస్టెన్స్‌లోనూ నాలుగేండ్ల డిగ్రీ కోర్సులు

- ఆర్ట్స్, సైన్స్, కామర్స్‌ల్లో లభ్యం
- అందుబాటులో 19 రకాల కోర్సులు
- మల్టీ డిసిప్లినరీలో ఏ సబ్జెక్టైనా ఎంపిక
- ఈ నెల నుంచే ప్రవేశాలు ప్రారంభం
- డిగ్రీ మధ్యలో వైదొలగినా సర్టిఫికెట్లు
- 'నమస్తే తెలంగాణ'తో ఇగ్నో వీసీ నాగేశ్వర్‌రావు వెల్లడి

ఏం చెప్పారంటే..

జనవరి సెషన్‌లో ప్రవేశాలు..

ఇగ్నోలో దూరవిద్యతో పాటు పలు ఆన్‌లైన్ కోర్సులను నిర్వహిస్తున్నాం. మల్టీ డిసిప్లినరీ విధానంలో సైకాలజీ వంటి సబ్జెక్టులను కూడా విద్యార్థులు ఎంచుకోవచ్చు. నాలుగేండ్ల డిగ్రీ కోర్సుల్లో చేరాలనుకొనే వారు ఈ జనవరి సెషన్ నుంచే ప్రవేశాలు పొందవచ్చు. దూరవిద్యతోపాటు ఆన్‌లైన్‌లోనూ ఈ కోర్సును పూర్తిచేయవచ్చు. స్వయం పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో ఈ కోర్సును పూర్తిచేయవచ్చు. జనవరి సెషన్ అడ్మిషన్స్ ఇప్పటికే ప్రారంభమయ్యాయి. ఆసక్తి గల వారు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.

8 సెమిస్టర్లు.. 160 క్రెడిట్లు

నాలుగేండ్ల డిగ్రీ కోర్సులో ఎనిమిది సెమిస్టర్లు, 160 క్రెడిట్లు ఉంటాయి. ఈ కోర్సులను మల్టీ డిసిప్లినరీ విధానంలో మేజర్, మైనర్ సబ్జెక్టులు తీసుకొని పూర్తిచేయవచ్చు. సైన్స్, ఆర్ట్స్, కామర్స్, సోషల్ సైన్సెస్, హ్యుమానిటీస్, లాంగ్వేజెస్, వొకేషనల్ విభాగాల్లో నాలుగేండ్ల డిగ్రీ కోర్సులను ప్రవేశపెట్టాం. నాలుగేండ్ల డిగ్రీ పూర్తిచేసిన వారు ఏడాది వ్యవధిలోనే పీజీ పూర్తి చేసే అవకాశం ఉంటుంది. మొత్తం 160 క్రెడిట్స్ గల ఆనర్స్ డిగ్రీలో కోర్సులో రీసెర్చ్‌కు 40 మార్కులుంటాయి.

మధ్యలో ఆపేయవచ్చు

రెగ్యులర్ కోర్సుల తరహాలో మల్టిపుల్ ఎంట్రీ ఎగ్జిట్ విధానాన్ని ఇగ్నోలోనూ అమలుచేస్తున్నాం. నేషనల్ క్రెడిట్ ఫ్రేమ్ వర్క్ (ఎన్‌సీఆర్‌ఎఫ్) ప్రకారం విద్యార్థులు చదివిన చదువులు వృథా కాకుండా.. క్రెడిట్స్ ప్రకారం సర్టిఫికెట్లు జారీచేస్తాం. డిగ్రీలో చేరిన వారు తమకు ఎప్పుడు కావాలంటే అప్పుడు చదువు మధ్యలో ఆపేయవచ్చు. డిగ్రీ ఫస్టియర్ తర్వాత ఆపేస్తే సర్టిఫికెట్, సెకండియర్ తర్వాత ఆపేస్తే డిప్లొమా, మూడేండ్లు పూర్తిచేస్తే డిగ్రీ, నాలుగేండ్లు పూర్తిచేస్తే ఆనర్స్ డిగ్రీ జారీచేస్తాం. ప్రస్తుతం ఇంగ్లిష్, హిందీ, ఉర్దూ మీడియంలో కోర్సులను నిర్వహిస్తున్నాం. ఎన్‌ఈపీ ప్రకారం ప్రాంతీయ భాషల్లోనూ కోర్సుల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నాం. మార్కెట్ అవసరాలకు తగినట్టుగా ఎప్పటికప్పుడు కొత్త కోర్సులను ప్రవేశపెడుతున్నామని వివరించారు.

ఫీజు తక్కువ ప్రయోజనాలెక్కువ

దూరవిద్యకు హైదరాబాద్‌లోని బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం దిక్సూచి వంటిది. తెలుగు వ్యక్తి బీఆర్‌ఏఓయూ వ్యవస్థాపకులైన ప్రొఫెసర్ జీ రాంరెడ్డి ఇగ్నో రీజినల్ సెంటర్‌ను ప్రారంభించారు. ఆయన బాటలోనే ఇగ్నోను ముందుకు తీసుకెళ్తున్నాం. డిస్టెన్స్ ఎడ్యుకేషన్, ఆన్‌లైన్ ఎడ్యుకేషన్లు మాత్రమే ఉన్నత విద్యలో నమోదును (గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో) పెంచగలవు. దేశవ్యాప్తంగా ఓపెన్ వర్సిటీలు ఇప్పటికే ఈ ప్రక్రియలో నిమగ్నమయ్యాయి. అనేక మంది పేద, అణగారిన విద్యార్థులకు విద్యాదానం చేస్తున్నాయి. దూరవిద్యలోని కోర్సుల ఫీజు తక్కువగా.. ప్రయోజనాలు ఎక్కువగా ఉంటాయి. మూడేండ్ల బీఏ కోర్సు ఫీజు ఏడాదికి రూ.4,400 మాత్రమే. ఆనర్స్ డిగ్రీ కోర్సు ఫీజులు రూ.4,900గా తీసుకుంటున్నాం.

ఏఐఎస్‌టీఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శిగా సదానందంగౌడ్

హైదరాబాద్, జనవరి 14 (నమస్తే తెలంగాణ): ఎస్టీయూటీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీ సదానందం గౌడ్ అఖిల భారత సెకండరీ ఉపాధ్యాయుల సమాఖ్య (ఏఐఎస్‌టీఎఫ్) జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఏపీలోని కర్నూల్‌లో జరుగుతున్న ఏఐఎస్‌టీఎఫ్ జాతీయ సమావేశాల్లో సదానందంగౌడ్‌ను సెక్రటరీ జనరల్‌గా ఎన్నుకున్నారు. సదానందంగౌడ్ ఎన్నికపై ఎస్టీయూటీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పర్వత్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

ఎన్నికల్లో లెక్చరర్ల ప్రచారంపై ఈసీకి ఫిర్యాదు

హైదరాబాద్, జనవరి 14 (నమస్తే తెలంగాణ): అసెంబ్లీ ఎన్నికల్లో నిబంధనలకు విరుద్ధంగా ప్రచారం చేశారంటూ 9 మంది ప్రభుత్వ లెక్చరర్లపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు అందింది. ఓ పార్టీ అభ్యర్థికి మద్దతుగా సమావేశం నిర్వహించారని, ఆధారాలతో సహా ఓ వ్యక్తి వీరిపై ఈసీకి ఫిర్యాదు చేశారు. స్పందించిన ఈసీ వారిపై తగు చర్యలు తీసుకోవాలంటూ ఇంటర్ విద్య కమిషనర్, మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్‌ను ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

ఎంసెట్ పేరు మార్పు!

- మెడికల్ లేకపోవడంతో 'ఎం' పదం తొలగింపు
- పరిశీలనలో రెండు పేర్లు.. ఆమోదమే తరువాయి
- మే 10 నుంచే ఎంసెట్.. త్వరలో షెడ్యూల్ జారీ



హైదరాబాద్, జనవరి 14 (నమస్తే తెలంగాణ): ఇంజినీరింగ్, ఫార్మసీ, నర్సింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే టీఎస్ ఎంసెట్ పేరు మారనున్నదా? ఈ ఏడాది కొత్త పేరుతో ఈ సెట్‌ను నిర్వహించనున్నారా? అంటే అవుననే అంటున్నాయి విద్యాశాఖ వర్గాలు. ఎంసెట్ పేరు మార్పు అంశం ప్రస్తుతం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది. ఎంసెట్‌లో మెడికల్ లేకపోవడంతో ఎం (M) పదాన్ని తొలగించేందుకు అనుమతి కోరుతూ అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. ఇందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపి జీవోను జారీ చేయాల్సి ఉన్నది. అధికారిక సమాచారం ప్రకారం టీఎస్ ఈఏపీ సెట్, టీఎస్ ఈపీఏ సెట్ అనే పేర్లను పరిశీలిస్తున్నట్టు తెలిసింది.

నీట్‌తో దూరమైన మెడికల్ కోర్సులు

2012-13లో జాతీయంగా మెడికల్ సీట్ల భర్తీకి 'నీట్ యూజీ' ప్రవేశ పరీక్షను కేంద్రం ప్రవేశపెట్టింది. ఆ తర్వాత న్యాయ వివాదాల కారణంగా ఈ పరీక్ష ఆగింది. కేంద్రం చట్టం చేయడంతో 2016 నుంచి తెలంగాణసహా దేశవ్యాప్తంగా ఈ పరీక్షను నిర్వహిస్తున్నారు. ఎంబీబీఎస్, బీడీఎస్ వంటి మెడికల్ కోర్సులు.. కాలేజీలు ఎంసెట్ నుంచి దూరమయ్యాయి. అయినా అప్పటి నుంచి ఎంసెట్ పేరునే కొనసాగిస్తున్నారు. మెడికల్ పేరును సూచించే ఎం (M) పదాన్ని తొలగించాల్సి ఉన్నది. ఏపీలోనూ ఏపీ ఈఏపీ సెట్ అనే పేరు ఖరారు చేశారు. ఈ క్రమంలోనే ఉన్నత విద్యామండలి అధికారులు ఇటీవలే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. దీనిపై ప్రభుత్వ వర్గాలు ఉన్నత విద్యామండలి అధికారులతో చర్చలు జరిపారు. గతంలో జారీచేసిన ఎంసెట్ జీవోను సవరించి, కొత్త జీవోను జారీ చేయాల్సి ఉంటుందని ఉన్నత విద్యామండలి అధికారులు ప్రభుత్వానికి తెలిపారు. ఎంసెట్ పేరు మార్పు జీవో వారంలో విడుదలయ్యే అవకాశాలున్నట్టుగా అధికార వర్గాలు తెలిపాయి. తాజా సమాచారం ప్రకారం మే 10 నుంచి ఎంసెట్ ప్రారంభం కానుండగా, 10, 11 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మసీ 12 నుంచి ఇంజినీరింగ్ విభాగానికి ఎంసెట్ పరీక్షలను నిర్వహించేలా షెడ్యూల్‌ను రూపొందించారు. ఈ షెడ్యూల్‌ను సైతం ప్రభుత్వం విడుదల చేసే అవకాశమున్నది.

1985 నుంచి ఎంసెట్

ఉమ్మడి రాష్ట్రంలో 1984-85లో అన్ని వర్సిటీల్లో మెడికల్, ఇంజినీరింగ్ కోర్సుల్లో ఉమ్మడి ప్రవేశాలకు ఎంసెట్ ప్రారంభమైంది. అంతకు ముందు ఏ యూనివర్సిటీకి ఆ వర్సిటీ ప్రత్యేకంగా ప్రవేశ పరీక్షను నిర్వహించేది. ఇంజినీరింగ్, మెడికల్‌తోపాటు రానురాను ఫార్మసీ, అగ్రికల్చర్ వంటి కోర్సులు చేరడంతో అన్ని కలిసేలా EAMCET (ఎంసెట్) అనే పేరును ఖరారు చేశారు. ప్రస్తుతం ఎంపీసీ విభాగం విద్యార్థులకు ఇంజినీరింగ్, అండ్ టెక్నాలజీ కోర్సుల్లోని సీట్లను భర్తీ చేస్తున్నారు. ఇక బైపీసీ విభాగం విద్యార్థులకు బీ ఫార్మసీ, ఫార్మా స్యూటికల్ ఇంజినీరింగ్, డాక్టర్ ఆఫ్ ఫార్మసీ, ఫుడ్ టెక్నాలజీ, ఫుడ్ ఇంజినీరింగ్, బయో టెక్నాలజీ వంటి కోర్సుల్లో సీట్లను భర్తీచేస్తున్నారు. రెండేండ్లుగా బీఎస్సీ నర్సింగ్ కోర్సుల్లో సీట్లను ఎంసెట్ (బైపీసీ) ర్యాంకుల ఆధారంగానే భర్తీ చేస్తున్నారు.

అమెరికాలో వనపర్తివాసి మృతి

దినేశ్ (ఫైల్)

వనపర్తి టౌన్, జనవరి 14: అమెరికాలో వనపర్తికి చెందిన యువకుడు మరణించారు. వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన గట్టు వెంకన్న, లావణ్య దంపతుల కుమారుడు దినేశ్(22) బీటెక్ పూర్తి చేసి.. ఎంఎస్ చదివేందుకు గత డిసెంబర్ 28న అమెరికా వెళ్లారు. శనివారం రాత్రి భోజనం చేసి గదిలో పడుకున్న విద్యార్థి నిద్రలోనే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కుటుంబసభ్యులు కన్నీటిపర్యంతమయ్యారు. బాధిత కుటుంబ సభ్యులను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పరామర్శించారు. భౌతికకాయం త్వరగా తీసుకువచ్చేందుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో మాట్లాడుతానని సింగిరెడ్డి భరోసా ఇచ్చారు.

ఐటీలో వర్క్ ఫ్రమ్ కార్

- ఐటీ ఉద్యోగులకు ఇప్పుడు ఇదే పని విధానం
- కొత్త పని విధానాన్ని ప్రవేశ పెడుతున్న మైక్రోసాఫ్ట్
- టీమ్స్ యాప్ నుంచి కారులోనే పనిచేసేలా కార్యాచరణ

హైదరాబాద్ సిటీబ్యూరో, జనవరి 14 (నమస్తే తెలంగాణ): పనిచేసే విధానంలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకుంటున్నాయి. కరోనాతో వర్క్ ఫ్రమ్ హోం వచ్చింది. దానికి అలవాటుపడిన ఉద్యోగులు, తిరిగి ఆఫీసులకు వెళ్లి పనిచేయడానికి ఇష్టపడటంలేదు. ఈ విషయాన్ని గుర్తించిన కంపెనీలు హైబ్రిడ్ పని విధానాన్ని ప్రవేశపెట్టి ప్రస్తుతం అమలు చేస్తున్నాయి. తాజాగా ప్రపంచ ఐటీ దిగ్గజ కంపెనీ మైక్రోసాఫ్ట్ పని విధానంలో మరో విప్లవాత్మకమైన మార్పునకు శ్రీకారం చుట్టింది. ఉద్యోగులకు మరింత సౌకర్యవంతంగా ఉండేలా ఇంట్లో లేకపోయినా, ఆఫీసుకు రాకపోయినా.. ఎక్కడ ఉన్నా పనిచేసేలా వర్క్ ఫ్రమ్ కార్ పేరుతో కొత్త విధానాన్ని అమలు చేయబోతున్నది. మైక్రోసాఫ్ట్ ఆండ్రాయిడ్ ఆటో సాఫ్ట్‌వేర్‌తో తన మైక్రోసాఫ్ట్ టీమ్స్ యాప్‌ను అనుసంధానం చేస్తూ రిమోట్ వర్క్ (ఎక్కడినుంచైనా) పనిచేసే విధానానికి కొత్త భవిష్యత్తును చూపిస్తున్నది. మైక్రోసాఫ్ట్‌కు టీమ్స్ సాఫ్ట్‌వేర్ అప్లికేషన్ అత్యంత కీలకంగా ఉన్నది. కార్పొరేట్ కంపెనీల్లో పనిచేసే ఉద్యోగులు టీమ్స్ ద్వారానే ఎక్కువగా రోజువారీ కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు.

ఆండ్రాయిడ్ ఆటోతో అనుసంధానం

కంప్యూటర్లు, స్మార్ట్‌ఫోన్లలో ఆపరేటింగ్ సిస్టమ్స్ ఉన్నట్టుగానే కార్లల్లోనూ ఆండ్రాయిడ్ ఆటో, యాపిల్ కార్‌ప్లే పేర్లతో ఆపరేటింగ్ సిస్టమ్స్ ఉన్నాయి. వీటి వినియోగం కార్లలో విస్తృతంగా పెరిగింది. ఇన్ఫోటైన్‌మెంట్ పేరుతో అందిస్తున్న ఈ సేవలకు రోజురోజుకు సరికొత్త సేవలను కార్ల కంపెనీలు జతచేస్తున్నాయి. స్మార్ట్‌ఫోన్‌ను కార్‌లోని ఆండ్రాయిడ్ ఆటో లేదా యాపిల్ కార్ ప్లే యాప్‌కు అనుసంధానం చేస్తూ ఫోన్ నుంచి చేసే పలు కార్యకలాపాలను కారు నుంచి సులభంగా చేస్తున్నారు. దీనికి మరింత ప్రాధాన్యతనిస్తూ మైక్రోసాఫ్ట్ సంస్థ కార్పొరేట్ సంస్థల్లో పనిచేసే ఉద్యోగులకు అందుబాటులోకి తెచ్చిన టీమ్స్ యాప్‌ను కార్ల లోని ఆపరేటింగ్ సిస్టంతో అనుసంధానం చేస్తున్నది. దీంతో ఇప్పటి వరకు మైక్రోసాఫ్ట్ టీమ్స్ ద్వారా ఆఫీసు పనులను చేసే ఉద్యోగులు ఇక నుంచి కారులోంచే పనిచేసేలా సౌలభ్యాన్ని పరిచేయం చేస్తున్నది. దాదాపు సగం మంది కార్ల కొనుగోలుదారులు ఆపిల్ కార్‌ప్లే, ఆండ్రాయిడ్ ఆటో లేని వాహనాన్ని కొనుగోలుకు విముఖత చూపుతున్నారని ఇటీవల మెకిన్సే సర్వే వెల్లడించింది. ఆండ్రాయిడ్ ఆటో యాప్‌ను రోజ్లపై 200 మిలియన్ కార్లలో ఉపయోగిస్తున్నట్టు గూగుల్ పేర్కొన్నది. అందుకే ఈ కొత్త పనివిధానాన్ని వర్క్ ఫ్రమ్ కార్‌గా పేర్కొంటున్నారు. త్వరలోనే దీన్ని విస్తృతంగా వాడుకలోకి తెచ్చేందుకు కార్ల కంపెనీల తయారీదారులు, ఐటీ కంపెనీల నిర్వాహకులతో సంప్రదింపులు జరుపుతున్నారు.

సీసీటీఎన్ఎస్‌పై ట్రైనీ ఐపీఎస్‌లకు శిక్షణ

- హాజరైన ఎన్సీఆర్బీ జేడీ

హైదరాబాద్, జనవరి 14 (నమస్తే తెలంగాణ): తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా సమర్థంగా అమలవుతున్న క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్క్ అండ్ సిస్టమ్ (సీసీటీఎన్ఎస్)పై 76 ఆర్ఆర్ ట్రైనీ ఐపీఎస్‌లకు ఎన్సీఆర్బీ జాయింట్ డైరెక్టర్ సంజయ్ మథూర్ శిక్షణ ఇచ్చారు. ఆదివారం సర్దార్ వల్లభాయ్ నేషనల్ పోలీస్ అకాడమీలో ట్రైనీ ఐపీఎస్‌లకు దేశవ్యాప్తంగా 16 వేలకుపైగా పోలీస్‌స్టేషన్లలో అమలవుతున్న ఈ డిజిటల్ విధానంపై అవగాహన కల్పించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి డిజిటల్‌గా రికార్డులు భద్రపరచడం, ఆయా స్టేషన్ల నుంచి సమాచారం తీసుకోవడం, నేరస్థుల ట్రాక్‌రికార్డు మానిటరింగ్ చేయడం, ఆయా స్టేషన్ల పనితీరును అంచనా వేయడం, ఏ స్టేషన్ పరిధిలో ఎక్కువగా నేరాలు నమోదవుతున్నాయి? అవి ఏ తరహా నేరాలు? వాటిని అరికట్టడానికి ఎలాంటి చర్యలు తీసుకోవచ్చు? అనే విషయాలు తెలుసుకొనే విధానంపై వివరించారు. ఈ-గవర్నెన్స్ ద్వారా సమర్థ పోలీసింగ్ కోసం ఈ విధానాన్ని 2013 నుంచి దేశవ్యాప్తంగా అమలు చేస్తున్నారు.

తెలియని నంబర్.. సెక్సీ డీపీ!

- తెలిసిన వారిలాగే వాట్సాప్, టెలిగ్రామ్ మెసేజ్‌లు
- ఉద్యోగాలు, బిజినెస్ ఐడియాల పేరుతో చాటింగ్
- పెట్టుబడికి మూడింతల లాభాలిస్తామంటూ ఎర
- ఆపై రూ.లక్షలు కొల్లగొడుతున్న సైబర్ మోసగాళ్లు

హైదరాబాద్, జనవరి 14 (నమస్తే తెలంగాణ): సైబర్ నేరగాళ్లు రోజు రోజుకూ రెచ్చిపోతున్నారు. 'హలో మిస్టర్.. వై డిడెక్ట్ యూ ఆన్సర్ మై కాల్స్? ఎప్పట్నుంచి ట్రై చేస్తున్నానో తెలుసా? ఇంతకీ ఇప్పుడు ఏం చేస్తున్నారు? తిన్నారా? కాసేపు చాటింగ్ చెయ్యొచ్చు కదా?' అంటూ తెలిసిన వారిలా గుర్తు తెలియని నంబర్ల నుంచి ముఖ్యంగా ఫ్యాన్సీ నంబర్ల నుంచి వాట్సాప్, టెలిగ్రామ్ ద్వారా ఎంపిక చేసుకున్న కొన్ని ఫోన్ నంబర్లకు ర్యాండమ్‌గా మెసేజ్‌లు పంపుతున్నారు. అందమైన అమ్మాయిల్లా అర్ధనగ్న ఫొటోలతో సెక్సీ డీపీలు పెట్టి ఉద్యోగం, బిజినెస్ పేరుతో చాటింగ్ ప్రారంభిస్తున్నారు. ఆపై గిఫ్ట్‌కార్డులు కొంటే బ్యాంకు ఖాతాలో రెట్టింపు డబ్బులు జమ అవుతాయని, యూట్యూబ్‌లో వీడియోలు చూసి కామెంట్లు, రివ్యూలు రాయడం ద్వారా డబ్బు సంపాదించవచ్చని ముగ్గులోకి దింపుతున్నారు. ఒక్కో కామెంట్‌కు రూ.50 చొప్పున డబ్బులిస్తామని నమ్మబలుకుతూ రివ్యూ రాయాల్సిన లింకులను పంపుతున్నారు. ఆ లింకులు నిజమేనని నమ్మి ఓపెన్ చేస్తే.. మెల్లగా టార్గెట్లు ఇస్తున్నారు. రూ.1,000 పెట్టుబడి పెడితే రూ.3 వేల లాభం వస్తుందని చెప్తున్నారు. ఆ టార్గెట్లను పూర్తి చేయగానే ఆన్‌లైన్‌లో ప్రత్యేక అకౌంట్‌ను ఓపెన్ చేసి, వచ్చిన డబ్బులన్నీ అందులో జమ చేస్తున్నారు. ఆ సొమ్మును విత్‌డ్రా చేసుకోవాలంటే కొత్త టార్గెట్లు పూర్తి చేయాలని షరతులు విధిస్తూ రూ.లక్షలు వసూలు చేసి దారుణంగా మోసగిస్తున్నారు. ఇలాంటి కేటుగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వారు పంపే మెసేజ్‌లకు స్పందించవద్దని తెలంగాణ సైబర్ క్రైమ్ పోలీసులు హెచ్చరిస్తున్నారు. ఎవరైనా ఇలాంటి మోసాలకు గురైతే వెంటనే 1930 ఫోన్ నంబర్‌ను సంప్రదించాలని, లేదంటే స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు ఇవ్వాలని సూచిస్తున్నారు.

గుండెపోటుతో ఆటో డ్రైవర్ మృతి

మొదటిపేజీ తరువాయి...

గుర్రం మధుమోహన్, గౌరవాధ్యక్షుడు జయపాల్, కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్లకు ప్రత్యామ్నాయ ఉపాధి చూపకుండా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో ఆటో డ్రైవర్ల జీవితాలు రోడ్డునపడ్డాయని ఆందోళన వ్యక్తం చేశారు. పండుగ పూట కూడా గిరాకీ లేక పోవడంతో కుటుంబాన్ని ఎలా పోషించుకోవాలి? ముగ్గురు కూతుళ్లను ఎలా చదివించి, వివాహాలు ఎలా చేయాలి? అని ఆలోచించి, గుండెపోటుకు గురై సత్యనారాయణ మృతి చెందినట్టు వారు పేర్కొన్నారు. అతడి మృతికి ప్రభుత్వం బాధ్యత వహించి రూ.20 లక్షల ఎక్స్ గ్రేషియా అందించాలని డిమాండ్ చేశారు.

కాజీపేట-బలార్ష సెక్షన్‌లో మూడో రైల్వే లేన్ షురూ

- హసన్‌పర్తి రోడ్డు-ఉప్పల్ మధ్య విద్యుదీకరణ పూర్తి

హైదరాబాద్ సిటీబ్యూరో, జనవరి 14 (నమస్తే తెలంగాణ): కాజీపేట-బలార్ష సెక్షన్‌లో మూడో రైల్వే లేన్ అందుబాటులోకి వచ్చింది. హసన్‌పర్తిరోడ్డు-ఉప్పల్ మధ్య 12.7 కిలోమీటర్ల విద్యుదీకరణ పనులు పూర్తవడంతో 131.7 కి.మీ. పొడవైన మూడో లైన్ ప్రారంభమైనట్టు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ వెల్లడించారు. దీంతో గ్రాండ్ ట్రంక్ రూట్‌లో సరుకు రవాణా, ప్యాసింజర్ రైళ్ల రద్దీ మరింత తగ్గుతుందని తెలిపారు. విద్యుదీకరణ పనులను పూర్తిచేసిన సికింద్రాబాద్ డివిజన్ సిబ్బందిని అభినందించారు.

ఆ జేఎన్టీయూ కాలేజీల్లో సీట్లు నిండేనా?

- పాలేరు, మానుకోట కళాశాలల్లో నిరుడు 50 మంది మాత్రమే చేరిక
- ఆఖరు నిమిషంలో ఎంసెట్ కౌన్సెలింగ్
- జాబితాలో రెండు కాలేజీలకు చోటు

హైదరాబాద్, జనవరి 14 (నమస్తే తెలంగాణ): ఖమ్మం జిల్లా పాలేరు, మహబూబాబాద్‌లో నూతనంగా ప్రారంభించిన జేఎన్టీయూ కళాశాలల్లో ఈ ఏడాది అయినా సీట్లు నిండుతాయా? విద్యార్థులు చేరతారా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గత ఏడాది ఈ రెండు కాలేజీల్లో 50 లోపు మంది విద్యార్థులు మాత్రమే చేరిన నేపథ్యంలో సీట్ల భర్తీపై ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఈ విద్యాసంవత్సరంలో పాలేరుకు, మానుకోటకు జేఎన్టీయూ ఇంజినీరింగ్ కాలేజీలను మంజూరు చేశారు. సాంకేతిక విద్యను అందుబాటులో ఉంచాలన్న సంకల్పంతో గత కేసీఆర్ సర్కారు ఈ రెండు కాలేజీలను ఏర్పాటు చేసింది. ఈ కాలేజీల్లో సీఎస్ఈ (డాటాసైన్స్), సీఎస్ఈ, ఈసీఈ, ఈఈఈ, మెకానికల్ ఇంజినీరింగ్ వంటి కోర్సులను వీటిల్లో ప్రవేశపెట్టారు. ఆఖరు నిమిషంలో ఈ రెండు కాలేజీలను ఎంసెట్ కౌన్సెలింగ్ జాబితాలో చేర్చారు. దీంతో 50లోపు మంది విద్యార్థులు మాత్రమే ఈ కాలేజీల్లో ప్రవేశాలు పొందారు. ఆచార్యుల కొరత సమస్యను అధిగమించేందుకు ఇటీవలే జేఎన్టీయూ ఈ రెండు కాలేజీలకు ఆరుగురు చొప్పున కాంట్రాక్ట్ ఫ్యాకల్టీని నియమించింది. ల్యాబ్‌లను, కంప్యూటర్ ల్యాబ్‌లను ఏర్పాటు చేస్తున్నది. ల్యాబ్‌ల ఏర్పాటుకు ఒక్కో కాలేజీకి 30 చొప్పున కంప్యూటర్లను సమకూర్చారు. ఈ ఏడాది ముందుగానే ఎంసెట్ కౌన్సెలింగ్‌లో ఈ రెండు కాలేజీలు చేర్చనున్న నేపథ్యంలో ఈ ఏడాది సీట్లు నిండుతాయని జేఎన్టీయూ అధికారులు ఆశాభావం వ్యక్తంచేస్తున్నారు.

జేఎన్టీయూ అఫిలియేషన్ దరఖాస్తుల గడువు 20

హైదరాబాద్, జనవరి 14 (నమస్తే తెలంగాణ): నూతన విద్యాసంవత్సరంలో ఇంజినీరింగ్ సహా వృత్తివిద్యా కాలేజీలకు గుర్తింపు జారీ ప్రక్రియను జేఎన్టీయూ వేగవంతం చేసింది. కాలేజీలు ఈ నెల 20లోపు జేఎన్టీయూ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. ఏఐసీటీఈ అఫిలియేషన్ దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతుండగా, జేఎన్టీయూ సైతం ఈ ప్రక్రియను ప్రారంభించింది. ఈ సారి బీఈఈ, బీసీఏ, బీఎంఎస్ వంటి కోర్సులను నిర్వహిస్తున్న కాలేజీలు సైతం అఫిలియేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలని జేఎన్టీయూ అధికారులు సూచించారు.

PVR ఆర్.కె - బంజారాహిల్స్ | INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ | లక్ష్మీకళ - మూసాపేట
PVR పెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ | GPR జిపిఆర్ - కూకట్‌పల్లి
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ | INOX పత్వనెక్లిస్ మాల్ - కవాడిగూడ | PRASADS ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్
PVR నెక్లెస్ మాల్ - కూకట్‌పల్లి | INOX అశోక ఎ/సి - వై.జంక్షన్ | ఏషియన్‌రాధిక - కాప్రా
PVR గలేరియా - పంజాగుట్ట | మీరజ్ సినిమాస్ - బిల్‌సుఖ్‌నగర్ | ASIAN BLISS పీవీఫ్లానెట్ - కొంపల్లి
PVR పీవీఆర్ - ఎర్రమంజిల్ | మీరజ్ సినిమాస్ - ఐడీపీఎల్ | MUTHU విజయలక్ష్మీ - ఎల్‌బినగర్
PVR పీవీఆర్ - మూసారంబాగ్ | మీరజ్ సినిమాస్ - చందానగర్ | TIVOLI టివోలి - సికింద్రాబాద్
PVR ప్రెస్టన్ ప్లేమ్ - గచ్చిబౌలి | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి | ASIAN శివగంగ - బిల్‌సుఖ్‌నగర్
PVR ఐకాన్ - హైటెక్ సిటీ | లక్ష్మీనరసింహా - మియాపూర్ | షా కాంప్లెక్స్ - చింతల్
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి | PLATINUM ప్లాటినమ్ - అమీర్‌పేట | ప్లాటినమ్ - గచ్చిబౌలి
PVR ఎఎ2 ఎ/సి - మల్లాపూర్ | ASIAN పీవీ స్క్వేర్ - ఉప్పల్ | JP జెపి ఎ/సి - చందానగర్
Cinépolis లులు మాల్ - కూకట్‌పల్లి | ఎం.జె.ఆర్ - నారపల్లి | లక్ష్మణ్ ఎ/సి - వరంగల్
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి | AMB ఎఎంబి - గచ్చిబౌలి
Cinépolis డి.ఎల్.ఎఫ్ - ఉప్పల్

MYTHRI MOVIE DISTRIBUTORS LLP



సంధ్య 35 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
మల్లికార్జున 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
రాజధాని డీలక్స్ ఎ/సి - బిల్‌సుఖ్‌నగర్

PRASADS ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ | మీరజ్ సినిమాస్ - బిల్‌సుఖ్‌నగర్
PVR ఆర్.కె - బంజారాహిల్స్ | మీరజ్ సినిమాస్ - ఐడీపీఎల్
PVR పెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | మీరజ్ సినిమాస్ - చందానగర్
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
PVR నెక్లెస్ మాల్ - కూకట్‌పల్లి | లక్ష్మీనరసింహా - మియాపూర్
PVR గలేరియా -